ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 105 గురువారం 05-11-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

హనుమకొండకు విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసిన.. దాస్యం వినయ్ భాస్కర్..

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

హనుమకొండ నగరానికి విచ్చే సిన ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, వేద పండితులు, ధార్మిక చింతనాపరులు,చాగంటి కోటేశ్వరరావుని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసన సభ్యు లు దాస్యం వినయ్ భాస్కర్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావుతో ఆధ్యాత్మిక, ధార్మిక అంశాలపై ఆత్మీయంగా ముచ్చటించారు.

భారతీయ సంస్కృతి, సంప్ర దాయాలు, సనాతన ధర్మం, ఆధ్యాత్మిక విలువలను ప్రజల్లోకి తీసుకెళ్తూ తన ప్రవచనాల ద్వారా సమాజానికి మార్గదర్శనం చేస్తున్న చాగంటి కోటేశ్వరరావు సేవలను దాస్యం వినయ్ భాస్కర్ కొనియాడారు ఆధ్యాత్మికతతో సమాజంలో నైతిక విలువలు, మానవీయ త,ధర్మబద్ధమైన జీవన విధా నం పెంపొందించేందుకు



చాగంటి కోటేశ్వర రావు ప్రవచనాలు ఎంతగానో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు.

రుద్రేశ్వరునికి పంచామృత అభిషేకం..

ఆలయ అభివృద్ధికి కృషిచేసిన బసవరాజ్ సారయ్యకు ఘన స్వాగతం పలికిన ఆలయ ప్రధాన అర్చకులు.. గంగు ఉపేంద్ర శర్మ



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయము నందు ఆశ్వయుజ శుద్ధ దశమి యుక్త ఏకాదశి సౌమ్యవారము (బుధవారం)పురస్కరించుకొని ఉదయం ప్రాత: కాల నిత్యా న్నిక కార్యక్రమాలు నిర్వర్తించి రుద్రేశ్వరునికి పంచామృతా భిషేకం నిర్వర్తించడం జరిగి నది.బుధవారం దేవాలయాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దేవాలయం ముందు భాగంలో కూడా నిధులతో రోడ్డు వెడల్పు గార్డెన్ సుందరీకరణకు ముఖ్య పాత్ర పోషించిన బసవరాజు సారయ్య దేవాలయాన్ని సందర్శించిన సందర్భంలో వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి గర్భాలయం లోని రుద్రేశ్వరునికి శివనామ అష్టోత్తర పూజలు నిర్వర్తింప జేసి ఆలయ నాట్య మండపం లో స్వామివారి తీర్థప్రసాదాలు శేష వస్త్రాలు అందించడం జరిగినది.వారి వెంట గోరంట్ల రాజు, శ్రీమాన్ , మరియు కామేష్ చతుర్వేది భారత్ పెట్రోలియం స్టేట్ ఆఫీసర్ , జగన్నాధ రావు జనరల్ మేనేజర్ హైదరాబాద్ ,అభిషేక్ సింగ్ డిజిఎం తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ , వెంకటరమణ ఎఫ్ఎస్ఓ భారత్ పెట్రోలియం మరియు సుధీర్ కన్నాల సేల్స్ మేనేజర్ వరంగల్ భారత్ పెట్రోలియం వారి వెంట రావడం జరిగిన ది .వీరందరికీ వేద స్వస్తితో వేద ఆశీర్వచనం నిర్వర్తించడం జరిగినది.ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ గతంలో నేను మంత్రిగా ఉన్న సందర్భంలోనే ఎన్నో ఆటం కాలు ఎదురైన దేవాలయం ముందు భాగంలో అభివృద్ధి పరచామని 14 సంవత్సరాలు గడుస్తున్న దేవాలయం ముందు భాగంలో పూర్తిస్థాయిలో విస్తర ణ జరగలేదని చేయాల్సిన బాధ్యత కూడా అధికారులపై ఉన్నదని గృహ యజమాను లను ఒప్పించి నిధులు పుష్క లంగా ఉన్నందున ప్రపంచ బ్యాంకు నిధులు కూడా ఉన్నా యని త్వరీతగతిన అభివృద్ధి చేయాలని సుందరీకరణ వలన టూరిజం హబ్ గా ఈ దేవాల యం మారుతుందని దేవాల యం ప్రాంగణంలో కూడా, కేంద్ర పురావస్తుశాఖ వారు అభివృద్ధి పరచడం పట్ల ఆయన హర్షం ప్రకటిస్తూ గార్డెన్ నూతన శిల్పాలను ఏర్పాటు వారు ప్రణాళిక బద్ధకంగా చేస్తున్నా రని ఆయన పేర్కొన్నారు . మరియు ఒకధ్యాత్మిక గురువు చాగంటి కోటేశ్వరరావు వేయి స్తంభాల దేవాలయం గురించి ఇందులో కొలువై ఉన్న రుద్రేశ్వ రుని గురించి గొప్పగా వివరించడం మన ప్రాంత ప్రజల అదృ ష్టమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, ఈ ఓ డి .అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం..

ఉనికి కోసం.. బిఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు ప్రజలు విశ్వసించరు... దమ్ముంటే బహిరంగ చర్చకు రండి అంటూ.. దాస్యంకు సవాల్ చేసిన.. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజీపేట ప్రాంత అభివృద్ధికి ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నామ ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.బుధవారం కాజీపేటలోని 47, 62వ డివిజన్ల పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీల్లో రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు వివిధ అభి వృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో ఎమ్మె ల్యే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని,ఎస్సీ కాలనీలు, మురికివాడలు, వెనుకబడిన ప్రాంతాల అభి వృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. కేవలం జీవోలు తీసుకురావడం, కొబ్బ రి కాయలు కొట్టి శిలాఫలకాలు ఏర్పాటు చేయడమే అభివృద్ధి కాదని, ప్రారంభించిన పనుల ను పూర్తి చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. తమ పరిధిలో చేపట్టిన పనుల్లో సుమారు 98 శాతం పూర్తి చేశామని, మిగిలిన పనులను కూడా వేగంగా పూర్తి చేస్తున్నా మని వెల్లడించారు.కాజీపేటలో గతంలో రోడ్ల పరిస్థితి, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు స్వయంగా గమ నించాలని అన్నారు. సోమిడి నుంచి కాజీపేట పోలీస్ స్టేషన్ వరకు రహదారి అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. 47వ డివిజన్ ఎస్సీ కాలనీలో మిగిలిన రోడ్ల పనులకు సుమారు రూ. 50 నుంచి రూ. 60 లక్షల వరకు టెండర్లు పూర్తయ్యాయని, మరో వారం నుంచి పది రోజుల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కాజీపేట బస్టాండ్ నిర్మాణానికి అవసరమైన స్థలంపై గతం లోనే జిల్లా కలెక్టర్‌కు సమగ్ర విచారణ జరిపి, భూమికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించాలని వినతిపత్రం అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సంబంధిత భూమి ప్రభుత్వ భూమి అని తేలితే ప్రజా అవసరాల కోసం ఒక్క గజం కూడా వదులుకునే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. కాజీపేట లో బస్టాండ్ నిర్మాణం ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉందని, గతంలో పదేళ్ల పాటు అధికా రంలో ఉన్నవారు ఎందుకు ఈ సమస్యను పరిష్కరించ లేక పోయారని ప్రశ్నించారు. తమ మూడేళ్ల పాలనలో బస్టాండ్‌కు స్థలం సమకూర్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ భూముల విషయంలో విచారణ కోరాం.వైఎస్సార్ నగర్‌తో పాటు ఇతర ప్రాంతా ల్లోని భూములపై కూడా పూర్తి స్థాయి విచారణ జరిపించాలని కలెక్టర్‌కు లేఖలు ఇచ్చినట్లు తెలిపారు. కాజీపేట చౌరస్తాలో కాంప్లెక్స్‌కు సంబంధించి 2020 లో అప్పటి పాలకులు అనుమ తుల మంజూరులో నిబంధ నలు ఉల్లంఘించారా లేదా అనే విషయంపై విచారణ జరిపించాలని కోరినట్లు చెప్పారు. 2026లో జారీ అయిన ఆక్యుపెన్సీ సర్టిఫికె ట్‌తో పాటు భవన వినియోగ అనుమతుల విషయంలోనూ స్పష్టత ఇవ్వాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు మరోసారి లేఖ రాసినట్లు వెల్లడించారు.పేదల ఇళ్ల అంశాన్ని రాజకీయాలకు వాడుకోవడం సరికాదని ఎమ్మెల్యే అన్నారు. ఇటీవల 42 మందికి ఇళ్లను అందించిచామని, అర్హులైన పేదలకు ఇళ్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూములకు సంబంధించిన వివాదాలను సంబంధిత అధికారులు పరిశీలిస్తారని, ప్రజలకు న్యాయం జరిగేలా తాను కలెక్టర్ దృష్టికి సమస్యలను తీసుకెళ్తానని తెలిపారు.కాజీపేటలోని పలు ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలిస్తున్నామని, నియోజక వర్గంలో ప్రధానంగా ఉన్న మురికివాడలుగా ఉన్న బోడగుట్ట, సమ్మయ్య నగర్, దిండయాల్ నగర్, కంచరకుంట తదితర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అంతర్గ త రోడ్లు డ్రైనేజీ లు మెరుగు పరిచామని పేర్కొన్నారు.

గతంలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు పునరావృతం కాకుండా అభివృద్ధి పనులు చేపడుతు న్నామని తెలిపారు.చోరబండ రాజు మాడవీధుల అభివృద్ధి విషయంలో గతంలో జరిగిన సమావేశాల్లో తీసు కున్న నిర్ణయాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన తర్వాతే సంబంధిత ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని గతంలో నిర్ణయించినట్లు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో సుమారు రూ. 30 కోట్ల నిధులతో ఆలయ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. అక్కడ ఇల్లులు కోల్పోయిన బాధిత కుటుంబాలకు నష్టపరిహారంగా డబల్ బెడ్ రూమ్ ఇళ్లు,ఇంటికి ఒక ఉద్యోగం కల్పించిన విషయా న్ని గుర్తు చేశారు.రాజకీయ విమర్శలు, వ్యక్తిగత ఆరోపణల కంటే ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులపైనే తాము దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాజీపేటలో గత పదేళ్లలో జరిగిన అభి వృద్ధికి, ప్రస్తుత మూడేళ్లలో చేపట్టిన పనులకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలే పరిశీలించి నిర్ణయించాలని అన్నారు. ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలని, తాము ఇచ్చిన హామీల అమలులో జవాబుదారీ తనంతో ముందుకు సాగుతా మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ విజయ్ శ్రీ రజాలి మరియు తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు మండలంలో పలు పర్యటనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

ఆహార ఫ్యామిలీ రెస్టారెంట్"ను ప్రారంభించిన ప్రముఖులు

ఆదర్శ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్' నూతన కమిటీ బోర్డు ఆవిష్కరణ..



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఐనవోలు మండలంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్ర సమీపంలో నిర్వహించిన పలు ప్రారంభో త్సవ కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథులుగా హాజర య్యారు.

ఘనంగా "ఆహార ఫ్యామిలీ రెస్టారెంట్" ప్రారంభోత్సవం..

ఐనవోలు మండలం పున్నెలు క్రాస్ వద్ద ఐనవోలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన "ఆహార ఫ్యామిలీ రెస్టారెంట్" ను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు అందుబాటులో ఉండేలా, సరికొత్త హంగులతో, నాణ్యమైన ఆహార విలువలలో ఈ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను తీసుకురావడం అభినందనీ యమన్నారు. సుధీర్ గౌడ్ వ్యాపార పరంగా మరింత ఉన్నతి సాధించాలని వారు ఆకాంక్షించారు.ఆదర్శ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్' బోర్డు ఆవిష్కరణ.. అనంతరం పున్నెలు స్టేజి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "ఆదర్శ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్" నూతన కమిటీ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. ఆటో కార్మికుల సంక్షేమానికి తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. డ్రైవర్లు అందరూ ఐక్యమ త్యంతో ఉంటూ, ప్రయాణికు లకు సురక్షితమైన సేవలు అందించాలని కోరారు. ఈ రెండు కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ శ్రేణులు, అసోసియేషన్ నిర్వాహకులు, ఆటో కార్మికులు మరియు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో ఆల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ

(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా స్థాయి పోటీలలో ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభకు విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలను అభినందించారు.

కరీంనగర్‌లోని జిల్లా సైన్స్ మ్యూజియంలో నిర్వహించిన ఈ పోటీలలో మొత్తం 69 ప్రాజెక్టులు ప్రదర్శించగా, కేవలం 5 ప్రాజెక్టులు మాత్రమే రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయని ఆయన తెలిపారు. అందులో ఆల్ఫోర్స్ పాఠశాలకు చెందిన రెండు ప్రాజెక్టులు స్థానం దక్కించుకోవడం విద్యాసంస్థకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రాజెక్టులు:

సాని నెస్ట్: ఆరోగ్యం మరియు పరిశుభ్రత విభాగంలో రూపొందించిన ఈ ప్రాజెక్టును తొమ్మిదవ తరగతి విద్యార్థిని వేద్య శ్రీ, ఎనిమిదవ తరగతి విద్యార్థిని దీక్షా శ్రీ ప్రదర్శించి అర్హత సాధించారు.

వంటింటి వ్యర్థాల నుండి క్లీనర్: వ్యర్థాల నిర్వహణ విభాగంలో వంటింటి వ్యర్థాలను సద్వినియోగం చేస్తూ రూపొందించిన ఈ ప్రాజెక్టును ఎనిమిదవ తరగతి విద్యార్థిని పి. శ్రేష్ఠ, తొమ్మిదవ తరగతి విద్యార్థిని కె. లాస్యశ్రీ ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.



ఈ సందర్భంగా డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, "పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి, శాస్త్రీయ పద్ధతుల ద్వారా పరిష్కారాలను కనుగొనేలా విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడమే సైన్స్ కాంగ్రెస్ ప్రధాన ఉద్దేశ్యం. విద్యార్థుల పరిశోధనా ఆసక్తి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి ఈ విజయం నిదర్శనం" అని ప్రశంసించారు. రాబోయే రాష్ట్రస్థాయి పోటీలలోనూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతలైన నలుగురు విద్యార్థులతో పాటు, వారికి మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయులను పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధి కారి.. డాక్టర్ ఏ. అప్పయ్య..





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య జిల్లాలోని వంగర, ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని ఫార్మసీ (మందుల నిల్వలు), ల్యాబొరేటరీ రికార్డులు, రిజిస్టర్ల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీ లించారు. మందుల నిల్వలు, పంపిణీ వివరాలు, ప్రయోగశాల పరీక్షల రికార్డులు సక్రమంగా నిర్వహి స్తున్నారా లేదా అనే అంశా లను తనిఖీ చేసి, రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును సమీక్షించారు. ముఖ్యంగా మాతా శిశు ఆరోగ్య సేవలు , సాధారణ టీకాల కార్యక్రమం, హెచ్‌పీవీ వ్యాక్సి నేషన్ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. అలాగే నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు విస్తృతంగా స్క్రీనింగ్ నిర్వహించి, వ్యాధులు గుర్తించిన వారికి సకాలంలో చికిత్స అందిస్తూ నిరంతర ఫాలోఅప్ చేయాలని సూచించారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులను ముందు గానే గుర్తించి, వారికి తగిన చికిత్స అందించాలని తెలి పారు.

కీటక జనిత వ్యాధులైన డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధుల నియంత్ర ణకు పారిశుద్ధ్య కార్యక్రమాలు, దోమల నివారణ చర్యలు, యాంటీ లార్వా ఆపరేషన్లు ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాలను సమర్థ వంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సమన్వ యంతో పనిచేస్తూ అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత సమయం లో పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య సూచించారు. ఇట్టి కార్యక్రమంలో వంగర వైద్యాధికారులు డాక్టర్ రహమాన్, డాక్టర్ రూబీన, ముల్కనూరు వైద్యాధికారి డాక్టర్ ముజీబు , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 15 నుండి ఆశాల సమ్మె..

హనుమకొండ డిఆర్‌ఓ & డిఎంహెచ్‌ఓ సమ్మె నోటీసు..



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని పని భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ, డిసెంబర్ 15 నుండి సిఐటియు, బిఆర్టియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి, ఆశా వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు రాగుల రమేష్ తెలిపారు. సమ్మెకు సంబం ధించిన సమ్మె నోటీసులను జిల్లా వైద్యాధికారి కి జిల్లా కలెక్టర్ (డిఆర్ఓ) లకు సమ్మె నోటీసులను అందజేయడం జరిగింది.. ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆశాలకు ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పి మూడు సంవత్సరాలు గడుస్తున్న ఆ హామీని అమలు చేయలేదని, అనేక సందర్భాల్లో ఆందోళ నలు పోరాటాలు చలో అసెంబ్లీ కార్యక్రమాలు నిర్వహించిన వేతనాలు పెంచుతామని చెప్పినటువంటి ప్రభుత్వం ఇప్పటివరకు ఒక రూపాయి పెంచకపోగా పని భారాన్ని వేస్తూ ఆశలతో వెట్టిచాకిరి చేపిస్తున్నారని ఆయన అన్నారు, 50 లక్షల రూపా యల ఇన్సూరెన్స్ చనిపోతే మట్టి ఖర్చులకు 50 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయ లు రిటైర్మెంట్ అయిన తర్వాత పారితోషకంలో సగం పెన్షన్ ఇవ్వాలని ఈ సమ్మె చేస్తున్నట్లు రమేష్ తెలిపారు సమ్మె సన్నహా కాల్లో భాగంగా నవంబర్ 16వ తేదీన ఆశాల జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో బి ఆర్ టి యు జిల్లా కన్వీనర్ కోఆర్డినేటర్ నాయిని రవి, ఆశా యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు చుంచు రాజేశ్వరి, సిహెచ్ శ్రీవాణి జే శ్వేత జి పొదిలి నవమణి అరూరి లత బి ఆర్ టి యు ఆశా యూనియన్ నాయకులు బండారి మంజుల, ప్రేమలత, సుజాత, కవిత, లావణ్య విజయ,తిరుమల, నిర్మల లతోపాటు ఆశాలు పాల్గొన్నారు

ఎంపీ వంశీకృష్ణ లేఖను ఖండించిన కాంగ్రెస్ నేతలు..



మల్హర్, ప్రత్యక్ష సాక్షి

గణపతి సచ్చిదానంద స్వామీజీ మంథని పర్యటనపై ఎంపీ గడ్డం వంశీకృష్ణ రాసిన లేఖను మల్హర్ రావు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రుద్రారం ఏడో వార్డు సభ్యుడు చంద్రగిరి అశోక్ ఖండించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలను రాజకీయాలతో ముడిపెట్టడం సరికాదని అన్నారు. స్వామీజీ పర్యటనతో ప్రాంతంలో ఆధ్యాత్మికత, ప్రశాంతత, సోదరభావం పెంపొందుతాయని పేర్కొన్నారు. పర్యటన ఖర్చులపై ఎంపీ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు. వివరాలు తెలియకుండా ఆరోపణలు చేయడం తగదన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని, రాహుల్ గాంధీ పాదయాత్రతో పాటు ఇతర రాష్ట్రాల్లో పార్టీ బాధ్యతలను సమర్థంగా నిర్వహించారని కొనియాడారు. ఎంపీగా గెలిపించిన నాయకుల కృషిని గుర్తించాలని సూచించారు. మంథిని ప్రాంతంలో కాంగ్రెస్ నాయకులను కలుపుకొని వెళ్లాలని, పార్టీ ఐక్యతకు భంగం కలిగించే విధంగా వ్యవహరించవద్దని హితవు పలికారు. ఎంపీ వ్యవహారశైలిపై ఆధారాలతో సహా పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేస్తామని అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు సభ్యుడు గాదె గట్టయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సంగం సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు మంతెన మహేష్, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

ఇండోనేషియా అంతర్జాతీయ ఆర్ట్ ప్రదర్శనకి జెస్సికా చిత్రం ఎంపిక..

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని



చిత్ర కళలో అంతర్జాతీయ స్థాయి అకాడమీ అయిన ఎస్ ఎస్ ఆర్ కె అకాడమీ ద్వారా జెస్సికా ఇటీవల దాదాపు 20 దేశాలు పోటీపడిన ఇండోనేషియాలో జరుగుతున్న ఇంటర్నేషనల్ ఆర్ట్ ఎగ్జిబిషన్ కి జెస్సికా గీసిన చిత్రం ఎంపికయింది. అలోక్ హైస్కూల్ లో ఆరవ తరగతి చదువుతున్న జెస్సికా గీసిన ఆ చిత్రాలు ఇండోనేషియాలో రెండు వారాలపాటు ప్రదర్శించనున్నారు. అంతర్జాతీ య స్థాయి పోటీల గురించి సమాచారం ఇస్తూ, తమను ఆ పోటీలలో పాల్గొనే విధంగా సరైన మార్గనిర్దేశం చేస్తున్న అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ కి, ఇండోనేషియా ఆర్ట్ ఎగ్జిబిషన్ ఆర్గనైజర్ సెప్ట మియోసకి ఎంపికైన కళాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జెస్సికా సాధించిన ఈ అంతర్జాతీయ విజయం పట్ల కుటుంబ సభ్యులు ఆనందించారు. స్కూల్ యాజమాన్యం సర్టిఫికెట్ అందజేసి అభినందించారు.

మాదిగల ఓట్లు మాదిగలకు వేసుకుంటే రాజ్యాధికారం సాధిస్తాం..

మంథనిలో మాదిగల ఐక్యవేదిక ఆత్మీయ సమ్మేళనంలో నాయకులు



టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల గ్రౌండ్ లో మాదిగల ఐక్యవేదిక ఆత్మీయ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు అనంతరం కళాశాల గ్రౌండ్ నుండి ర్యాలీగా స్థానిక మాతా శిశు హాస్పిటల్ పక్కన గల బిఎస్ బంకెట్ హాల్ లో మాదిగల ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థలు మరియు చట్టసభలలో మాదిగల గెలుపే లక్ష్యంగా మాదిగ బిడ్డల రాజ్యాధికారమే లక్ష్యంగా మాదిగలంతా ఐక్యంగా ఉద్యమించి పంచాయతీ నుంచి పార్లమెంటు దాకా మాదిగల రాజ్యాధికార పీఠం దిశగా అడుగులు వేయాలని ఇందులో భాగంగానే ప్రతి ఒక్క మాదిగ బిడ్డలు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు వివిధ గ్రామాల నుండి మంథని డివిజన్ లోని నాలుగు మండలాల నుంచి విచ్చేసిన మంథని డివిజన్ స్థాయి మాదిగల కు మాదిగల ఐక్యవేదిక తరపున పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని భవిష్యత్తులో మాదిగల ఐక్యవేదిక నిర్మించే ఉద్యమాలలో ఒక్క పిలుపుతో మాదిగలంతా తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాదిగల ఐక్యవేదిక నాయకులు వేల్పుల రాజు బూడిద తిరుపతి మంథని రాకేష్ ఇందారపు నవీన్ పుట్టపాక సర్పంచ్ కన్నూరి రాజ బాపు కొయ్యల మొండి కన్నూరి బాపు తోకల మల్లేష్ నాగేల్లి మహేష్ దూడపాక శ్రీధర్ వేల్పుల శ్రావణ్ కొయ్యల దేవేందర్ పొయిల సుమన్ కడారి సంజయ్ వేల్పుల సత్యం బూడిద రమేష్ వేల్పుల సామ్రాట్ వేల్పుల వేల్పుల శ్రావన్ రాజయ్య కాసిపేట రమేష్ కాసిపేట సాగర్ కమాన్ పూర్ మరియు ముత్తారం మండలానికి చెందిన న్యాయవాదులు విరుగురాల సంతోష్ పారునంది సురేందర్ ఇనుముల ప్రదీప్ మంథని లింగయ్య కొయ్యల రాయమల్లు కాసిపేట పోశం వేల్పుల శ్రీకాంత్ పోయిల తిరుపతి విరుగురాల ప్రసాద్ వివిధ గ్రామాలకు చెందిన మాదిగ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టనున్న స్వప్నకి ఘనంగా సన్మానం..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలోని వెంకట్రావుపేట వార్డు కి చెందిన బత్తుల స్వప్న గ్రూప్ 2లో విజయం సాధించిహొహొనిజామాబాద్‌లో శిక్షణ పూర్తి చేసుకుని జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలో డిప్యూటీ తహసీల్దార్‌గా నేడు బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ ఆమెను, ఆమె తండ్రి బత్తుల శంకర్‌ను ఘనంగా సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా రెబ్బాస్ మహేష్ మాట్లాడుతూ బత్తుల స్వప్న సాధించిన విజయం వెంకట్రావుపేట గ్రామానికి గర్వకారణమని, ఆమె కృషి పట్టుదల మరెందరో యువతీ యువకులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు కుమార్తెను ముందుండి నడిపించి ఆమె విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన తండ్రి బత్తుల శంకర్‌ను ప్రత్యేకంగా అభినందించారు గ్రామీణ ప్రాంతాల యువత కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని వారి విజయాలకు సమాజం అండగా నిలవాలని రెబ్బాస్ మహేష్ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బురం రాజేష్, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బెథుగం రాజశేఖర్‌హొవార్డు ప్రజలుహొ నాయకులుహొహొ పాల్గొని బత్తుల స్వప్నకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మంథని అయ్యప్ప దేవాలయానికి మైకు బుంగలు ఇచ్చిన కట్ట ప్రవీణ్ దంపతులు..



టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని అయ్యప్ప దేవాలయానికి బుధవారం మైకు బుంగలు ఇచ్చిన మంథని వాస్తవ్యులు ప్రవీణ్ సైకిల్ స్టోర్ కట్ట ప్రవీణ్ మంజుల దంపతులు ఈ సందర్భంగా మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాల గత 18 సంవత్సరాలు కొనసాగిస్తూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందుతున్నాము దేవాలయంలో భజనకు సంబంధించి రెండు మైకు బుంగలు కావాలని పూజారి నాగేశ్వర్ శర్మ తెలియజేయగా కుమారుడు విరాట్ మరియు మా కూతురు అల్లుడు నల్లాల ప్రవళిక సురేష్ దంపతుల సహకారంతో దేవాలయానికి అందజేయడం జరిగిందని వారు తెలపరిచారు ఈ కార్యక్రమంలో స్థానిక అయ్యప్ప భక్తులు ఎల్లంకి వంశీధర్, బోయిని పుల్లయ్య, ఎగ్లాస్పూర్ చేర్యాలు, మరియు రెడ్డి స్వామి, స్వాములు పాల్గొన్నారు.

అర్హులైన రైతులకు బ్యాంకర్లు అండగా నిలబడాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా

(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)

ఎల్ నినో ప్రభావంతో జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొన్నందున అర్హులైన రైతులకు బ్యాంకర్లు అండగా నిలవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. బ్యాంక్ అధికారులను ఆదేశించారు. కరువు వేళ సిబ్బంది మానవతా దృక్పథంతో వ్యవహరించి పంట రుణాల పునర్వ్యవస్థీకరణ ద్వారా రైతులకు ఆర్థిక ఉపశమనం కల్పించాలని కలెక్టర్ కోరారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ఐడీఓసీలో ఆర్డీవోలు షర్మిల, జల కుమారితో కలిసి ఎల్ డీఎం ఉమా శంకర్, ఆర్ బీఐ ఏజీఎం చిరంజీవి, నాబార్డ్ డీడీఎం జయప్రకాష్, ఇతర బ్యాంక్ ఉన్నత అధికారులతో సమావేశం నిర్వహించారు. రైతులకు అందించాల్సిన రుణ సదుపాయాలు, రుణాల పునర్వ్యవస్థీకరణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని కరీంనగర్ అర్బన్, కరీంనగర్ రూరల్, హుజురాబాద్ మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా గుర్తించిందన్నారు. పాక్షిక కరువు మండలాల్లో 36 నెలల వరకు(ఏడాది మారటోరియం+24 నెలలు) రుణాలను మధ్యకాలిక రుణాలుగా మార్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కరువు పరిస్థితుల కారణంగా రైతుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బ్యాంకర్లు బలవంతపు రుణ వసూళ్లకు పాల్పడవద్దని స్పష్టం చేశారు. అర్హులైన రైతులకు కొత్త రుణాలు అందించి వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల కు అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని సూచించారు.

మండలాల వారీగా యాక్షన్ ప్లాన్ తయారు చేసి.. రైతు వేదికలు, గ్రామసభల ద్వారా బ్యాంకులు అందిస్తున్న సేవలు వివరించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా రైతులకు అందించిన రుణాలపై నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించాలి.. జిల్లా వ్యాప్తంగా అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఉద్యాన శాఖ, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ ల ద్వారా ప్రభుత్వం మంజూరు చేసే రుణాలను అర్హులకు బ్యాంకు సిబ్బంది అందించేలా చర్యలు చేపట్టాలన్నారు

మెడికల్ షాప్ కుటుంబంపై దౌర్జన్యం చేస్తూ బెదిరింపులకు..మరియాల సంతోష్



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలోని ఖాదిహొహొకాంప్లెక్స్ లో వేద మెడికల్ రూముపై వచ్చిన ఆరోపణల పై మెడికల్ యజమాని మరియాల సంతోష్ బుధవారం మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం రూమ్ లీజుకు తీసుకోవడం జరిగిందని ఇందులో మెడికల్ పెట్టుకోవడం జరిగింది ఖాది కాంప్లెక్స్ లో ఉన్న ఈరూముకుహొహొవారికిహొహొనాలుగు వేల రూపాయలు కిరాయి ఇవ్వడం జరిగింది.కానీ మా దగ్గర 12.700 కిరాయి తీసుకుంటూ ఖాది కార్యాలయము వారిని మోసం చేయడం జరిగింది అయినా మళ్లీ ఇప్పుడు గతంలో ఇచ్చిన ఈ కాకుండా మరింత డిపాజిట్ డబ్బులుహొహొఇవ్వాలని లేని ఎడల ఖాళీ చేయాలని మమ్మల్ని ఇబ్బంది చేస్తున్నాడని మెడికల్ రూమ్ ఖాళీ చేసి తనకు అప్పగించాలని హొదౌర్జన్యంహొహొభయభ్రాంతులు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని అలాగే ఖాది ఉన్నత అధికారులను ఇలానేభయపెడుతున్నారని మాకు ఈ మెడికల్ షాప్ పైనే మా కుటుంబ జీవన ఉపాధిపొందుతున్నామని దీనిపై మాకు న్యాయం జరగాలని పత్రిక ముఖంగా ఖాది ఉన్నతాధికారులకు సమస్య పరిష్కరించాలని కోరుచున్నామని మరియాల సంతోష్అన్నారు.



దేవుడిని చూద్దాం.. రండి

మనుషులుగా మనమందరం భగవంతుడి బిడ్డలం. దేవతల అనుగ్రహంతోనే మన జీవితాల్ని సార్థకం చేసుకునే ప్రయత్నం చేస్తుంటాం. ఈ క్రమంలో ఎవరి ఇష్టదైవాలు కొలువైన ఆలయాలకు వారు వెళ్లటం, అర్చనలు చేయించుకోవటం, దేవతలను ప్రార్థించటం సర్వసాధారణంగా జరుగుతుంది. కొలిచే దేవత ఎవరైనప్పటికీ ఆలయ సందర్శన మనందరి జీవితాల్లో ఓ భాగం. గుడికి వెళ్లటం ద్వారా మనకు మానసిక ప్రశాంతత లభిస్తుంది. కొండంత అండ మన చెంతనే ఉందన్న ధైర్యం కలుగుతుంది. ఇక అంతా మంచే జరుగుతుందన్న భరోసా లభిస్తుంది. ఇదంతా జరగటం వెనుక ఎన్నో ఆధ్యాత్మిక రహస్యాలు దాగున్నాయి.

ఆగమశాస్త్రాలతోపాటు పురాణాలు, శాస్త్రాలు సందర్భానుసారంగా ఆలయాలను సందర్శించుకునే విధానాన్ని, అనుసరించవలసిన నియమాలను పేర్కొంటున్నాయి. వీటన్నిటిని అవగాహన చేసుకోవాలి. మనం గుడికి వెళ్లకపోతే దేవుడు కోపిస్తాడని అనుకోవాల్సిన అవసరం లేదు. గుడికి వెళ్లకపోతే మంచి జరగదనో, శాపం తగులుతుందనే భయంతోనో ఆలయాన్ని సందర్శించాల్సిన పని లేదు. చెయ్యాల్సిందంతా విధివిధానంగా, త్రికరణశుద్ధిగా చేసి మనం ఆలయానికి వెళ్లామా లేదా? స్వామిని దర్శించుకున్నామా లేదా? అని మాత్రమే ఆత్మపరిశీలన చేసుకోవాలి. అప్పుడు స్వామి తప్పకుండా మన గోడు వింటాడు. మనల్ని కరుణిస్తాడు. బాధలు తీరుస్తాడు.

ఆలయానికి ఎందుకు వెళ్లాలి?: ఆలయానికి వెళ్లడమంటే దేవుడిని భౌతికనేత్రాలతో చూడటం, మొక్కులు చెల్లించుకోవటం, అర్చనలు చేయించుకోవటం, తీర్థప్రసాదాలు స్వీకరించటం, మనకు అంతా మంచే జరగాలని కోరుకోవటం%తో% ఇవి మాత్రమే కాదు. ఇవన్నీ మనం పాటించే కొన్ని ఆచారాలు, సంప్రదాయాలు, విధివిధానాల్లో భాగం మాత్రమే. దైవదర్శనం కోసం మనం ఏర్పాటుచేసుకున్న వ్యవస్థలో ఇవన్నీ అంతర్లీనంగా సాగుతాయి. వీటన్నిటి వెనుకా దాగి ఉన్న పరమార్థాన్ని తెలుసుకుని దైవదర్శనం చేసుకోవాలి. అప్పుడే ఆలయానికి వెళ్లిన అసలైన పరమార్థం సిద్ధిస్తుంది. ఇదంతా జరగటం కోసమే ఆలయానికి వెళ్లాలే కానీ మన కోరికల చిట్టా భగవంతుడి ముందు విప్పటానికి కాదు. కష్టాలు చెప్పుకొని కోర్కెలు విన్నవించుకోవటానికి కానప్పుడు గుడికి ఎందుకు వెళ్లాలనే ప్రశ్న కలుగుతుంది.

భగవంతుడికి మన కష్టాలు చెప్పుకోకూడదా? మొక్కుకోవటం తప్పవుతుందా? అంటే%తో% అవి ఎంతమాత్రం తప్పు కానే కాదు. కానీ, కేవలం మనకేదో మంచి జరిగితే నీకిది చేస్తానంటూ భగవంతుడితో బేరసారాలాడటం మాత్రం తప్పు. మనకు మంచి జరగాలని, అందుకు భగవంతుడి ఆశీస్సులు ఉండాలని తప్పనిసరిగా కోరుకోవాలి. మన ప్రారబ్ధకర్మల నుంచి విముక్తి కలిగించమని స్వామిని అనేకవిధాలుగా అర్థించాలి కూడా. అయితే ఇవి భక్తినివేదన తీరులో ఉండాలి. అంతేకానీ బేరసారాల మాదిరిగా నాకిదైతే నీకిది అన్నట్టుగా ఉండకూడదు.

ఆలయాలు అనంతమైన శక్తికి కేంద్రాలు. భక్తుడిని భగవంతుడి సన్నిధికి చేర్చే వారధి దేవాలయం. గుడి సందర్శన మనలో చైతన్యాన్ని నింపాలి. దైవికమైన భావనలు మనలో మరింతగా పెరగాలి. ధర్మబుద్ధి ద్విగుణీకృతం కావాలి. ఆలయ సందర్శన మనకు లౌకిక పరిధులు దాటి అలౌకికమైన ఆనందాన్ని కలుగజేయాలి. మనలో సానుకూల శక్తుల్ని మరింతగా వృద్ధి చెందించాలి. మనిషి మనీషిగా మారేందుకు బీజం పడాలి. ఇవన్నీ సాకారం కావటానికే ఆలయానికి వెళ్లాలి. స్వామిని దర్శించుకోవాలి. అభిషేకించాలి. అర్చించాలి. ఇదంతా జరగాలంటే ఆలయ సందర్శనలోని అసలైన ఆశయాన్ని గుర్తించాలి. అందుకు సంబంధించిన విధివిధానాలను పూర్తిగా పాటించాలి.

గుడికి వెళ్లేముందుగా: ఏదైనా గుడికి వెళ్లాలని అనుకున్నప్పుడు ముందుగా కొన్ని నియమాలను తప్పనిసరిగా పాటించాలి. ఆలయ సందర్శన హడావుడి వ్యవహారం కాకూడదు. ఇంట్లో వారు వెళుతున్నారు కాబట్టి మొహమాటానికి, ఇక తప్పదు అన్నట్టు వెళ్లకూడదు. ఆలయ సందర్శన కూడా ఓ యజ్ఞం. గుడికి వెళ్తున్నామంటే ఓ యజ్ఞాన్ని ప్రారంభిస్తున్నట్లే లెక్క. యజ్ఞదీక్ష తీసుకున్న వ్యక్తి ఎంతటి నియమనిష్ఠలతో ఉంటాడో ఆలయ సందర్శనకు సంకల్పించుకున్న వ్యక్తి అంతే నియమాలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో ఉండాలి. పరమపవిత్రమైన ఓ కార్యానికి పూనుకొన్న వ్యక్తి ఎంతటి సహృదయంతో, ఎటువంటి వికారాలు లేకుండా ఉంటాడో ఆలయానికి వెళ్లాలనుకున్న వ్యక్తి కూడా అదేవిధంగా ఉండాలి. అప్పుడే దేవాలయాన్ని సందర్శించుకున్న పరమార్థం సిద్ధిస్తుంది. భగవంతుడితో భక్తుడికి అనుబంధం ఏర్పడుతుంది. ఆధునిక పరిభాషలో చెప్పాలంటే ఆలయం ఓ అయస్కాంతక్షేత్రం. ఆ క్షేత్రంలోకి ప్రవేశించటానికి మనకు కొంత శక్తి అవసరమవుతుంది. ఈ శక్తి పాటించే నియమాల ద్వారా మనకు కలుగుతుంది. అయస్కాంతం ఇనుమును మాత్రమే ఆకర్షిస్తుంది. ఇనుము దృఢత్వానికి సంకేతం. భక్తుడు కూడా అంత దృఢమైన మనసుతో ఉండాలి. అప్పుడే భగవచ్ఛక్తి మనల్ని తనవైపు తిప్పుకొంటుంది.

తొలి సోపానం.. శుచిత్వం: ఆలయానికి వెళ్లాలని నిశ్చయించుకున్న వ్యక్తి పూర్తి శుచిగా ఉండాలి. శుచిత్వం అంటే ఆంతరంగికంగాను, బాహ్యంగానూ రెండు విధాలుగా శుభ్రంగా ఉండాలి. పరిశుభ్రమైన మనసు, శరీరం అద్భుతాలను చేస్తాయి. ఆ విషయాన్ని గుర్తించిన సనాతన భారతీయ సంప్రదాయం శుభ్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ వచ్చింది. అసూయ, ఆందోళన, అనుమానం, అసహనం, ఈర్ష్య, ద్వేషం, కోపం మొదలైన అవగుణాలు లేని మనసు ఎంతో స్వచ్ఛంగా, నిర్మలంగా ఉంటుంది. దీన్నే మానసిక శౌచం అంటారు. స్వచ్ఛమైన మనసుతో చేసే పూజ, ధ్యానం, తపం ఎంత చిన్నవైనా అనంతమైన ప్రభావాన్ని కలిగిస్తాయి. అందుకే యోగి వేమన 'చిత్తశుద్ధి లేని శివపూజలేలరా?' అంటారు. అలాగే మలినాలేవీ శరీరానికి అంటకుండా ఉండేలా స్నానాది విధులు చెయ్యటాన్ని బాహ్యశౌచం అంటారు. భౌతికమైన శుభ్రత మానసిక ఉన్నతికి పునాదిగా నిలుస్తుంది. శారీరకంగా, అంతరంగికంగా ఉండే పరిశుభ్రత మనిషికి ఏకాగ్రతను ఇస్తుంది. అతడిని లక్ష్యసాధన వైపు నడిపిస్తుంది.

అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాం గతోపి వా
యస్మరేత్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః ?

నిత్యవిధుల్లో పూజా కార్యక్రమాలన్నీ ఈ శ్లోక పఠనంతోనే ప్రారంభమవుతాయి. భగవంతుడి అనుగ్రహం పొందాలంటే బాహ్య, అంతరంగ శౌచాలు తప్పనిసరి. పుండరీకాక్షుడి (విష్ణుమూర్తి) స్మరణం వల్ల శుచిత్వం వస్తుందని చెబుతుందీ శ్లోకం. బలం, ఆయుష్షు, ఆరోగ్యం, సంతోషం, ఆరోగ్యవంతమైన మనసు%తో% ఇవన్నీ శుభ్రత వల్లనే లభిస్తాయని శాస్త్రాలు ఘంటాపథంగా చెబుతున్నాయి. శుభ్రత లేని చోట పరమాత్మ ఉండడు. స్నానం చేసి, పరిశుభ్రమైన వస్త్రాలు ధరించి ప్రార్థన, ధ్యానం లేదా ఆలయ సందర్శన ప్రారంభించాలి. ఇది ఆధ్యాత్మిక సాధనలో తొలిమెట్టు. శాస్త్రగ్రంథాలు కూడా 'శుచిత్వం మాతరూపేణ' అని చెబుతాయి. శుచిత్వం మనకు తల్లివంటిది. తల్లి ఏవిధంగా బిడ్డకు సదా రక్షగా ఉంటుందో, అదేవిధంగా శౌచం కూడా మనల్ని రక్షిస్తుందని భావం.

సంప్రదాయ వస్త్రధారణ: ఆలయానికి వెళ్లాలని నిశ్చయించుకున్న తర్వాత పాటించాల్సిన తొలి నియమం శిరస్నానం చెయ్యటం. దీని ద్వారా శారీరక శుభ్రత సాధించాలి. ఆ తర్వాత శుభ్రమైన పొడివస్త్రాలు మాత్రమే ధరించాలి. గతంలో ఉపయోగించి, ఉతక్కుండా పక్కనపెట్టిన వస్త్రాలు ధరించి ఆలయానికి వెళ్లకూడదు. స్త్రీ పురుషులిద్దరూ శక్తిని బట్టి అవకాశం ఉన్నంతవరకు పట్టువస్త్రాలు, లేదంటే శుభ్రమైన సంప్రదాయ వస్త్రాలు మాత్రమే ధరించాలి. ఇందులో ఎటువంటి మినహాయింపు లేదు.

సంప్రదాయ వస్త్రాలు ధరించటం అర్థం లేని నియమం కాదు. నేటితరం అర్థం చేసుకోలేనంత విజ్ఞానం అందులో ఉంది. సంప్రదాయ వస్త్రధారణ మన మనసును పట్టి ఉంచే కళ్లెంలాగా పనిచేస్తుంది. మనం ధరించే వస్త్రాలు, వాటి రంగు మన మనసు మీద తప్పనిసరిగా ప్రభావం చూపిస్తాయి. ఆధునికత పేరుతో చిత్రవిచిత్రంగా ఉండే వస్త్రాలు ధరిస్తే వాటి ప్రభావం మనసు మీద పడి, మన ప్రవర్తన కూడా విచిత్రంగా ఉంటుంది. మనసు దేనిమీదా స్థిరంగా లగ్నం కాదు. అంతిమంగా భగవంతుడి మీద కూడా మన దృష్టి నిలవదు. ఇటువంటి వస్త్రాలతో గుడికి వచ్చారంటూ చుట్టుపక్కల వారు మనల్ని అదోరకంగా చూస్తారు. ఇది కూడా మన బుద్ధిని ప్రభావితం చేస్తుంది. అధికమైన ధర పెట్టి కొన్న వస్త్రాలు మన పటాటోపాన్ని ప్రకటించి, అహంభావాన్ని పెంచుతాయి. మన ఆలోచనంతా మన వస్త్రాలు, అందమైన అలంకరణ చూసి ఇతరులు ఏమనుకుంటున్నారో అనే భావనతో నిండిపోతుంది. భగవంతుడి సన్నిధిలో ఎటువంటి అహంకార మమకారాలు, వికారాలు పనికిరావు. మన దర్పం, ఆడంబరం స్వామిని మనకు దూరం చేస్తాయి. సర్వసాధారణంగా సంప్రదాయ వస్త్రాలు తెలుపురంగులో ఉంటాయి. తెలుపు స్వచ్ఛతకు చిహ్నం. వస్త్రాలు ఎంత స్వచ్ఛంగా ఉన్నాయో మన మనసు కూడా అంతే స్వచ్ఛంగా ఉండాలన్న సందేశం ఇందులో దాగుంది. తెలుపురంగు మన బుద్ధిలో ఉండే ప్రకోపాల్ని నియంత్రిస్తుంది. నియంత్రిత బుద్ధి భగవంతుడి మీద మాత్రమే లగ్నమవుతుంది. తద్వారా భగవంతుడి అనుగ్రహానికి చేరువయ్యేందుకు మార్గం సుగమం అవుతుంది. వస్త్రాల తర్వాతి అంశం అలంకరణ. దేవాలయానికి వెళ్లేటప్పుడు విపరీతమైన అలంకరణ పనికిరాదు. మనం వెళ్లేది భగవంతుడి ముందు మోకరిల్లటానికే గానీ సౌందర్యాన్ని ప్రదర్శించటానికి కాదనే విషయాన్ని గుర్తించాలి. సంప్రదాయ వస్త్రాలు ధరించిన తర్వాత స్త్రీ పురుషులిద్దరూ తిలకధారణ తప్పనిసరిగా చెయ్యాలి. తిలకం లేని నొసటితో దైవదర్శనం చెయ్యకూడదు. సంప్రదాయ భేదాలను బట్టి తిలకం, విభూది, తిరునామం%తో% ఏదైనా ధరించవచ్చు. తిలకం లేదా కుంకుమ ధారణ చెయ్యటానికి అర్హత లేనివారు విభూది / గంగసింధూరం ధరించాలి. ఏదోఒక తిలకం లేనిదే దైవదర్శనానికి అర్హత కలగదు.

ఆడంబర ప్రదర్శన వద్దు: కుటుంబసభ్యులు లేదా మిత్రులు, బంధువులతో కలిసి ఆలయానికి వెళ్లటం చాలా మంచిది. అయితే ఈ సందర్భంలో మనం ఆడంబరం ప్రదర్శించటం మాత్రం తగదు. ఇటీవలి కాలంలో ఆలయానికి వెళ్లటం కూడా మన హోదాను ప్రదర్శించే చిహ్నంగా మారింది. ఇది పూర్తిగా తగని పని. అత్యంత వినయంగా దైవదర్శన చేసుకోవాలి. స్వామి కోవెల ప్రాంగణంలో ప్రవేశించగానే ఆ స్వామి తప్ప మన వ్యక్తిగత స్థాయి మర్చిపోవాలి. మనసా, వాచా, కర్మణా దైవానికి మనల్ని మనం సమర్పించుకోవాలి. మనలోని అహంకారాన్ని అణచుకుని, స్వామికి శరణాగతి కావటమే దైవదర్శనం అంతరార్థం.

సమర్పణ భావమే ముఖ్యం: పూజాసామగ్రి ఏర్పాటులో ఎలాంటి లోపం చెయ్యకూడదు. అలాగని ఆర్భాటాలు చెయ్యాల్సిన పని కూడా లేదు. మన శక్తి లోపం లేకుండా దైవానికి ఏ వస్తువులు సమర్పించగలమో ఆ వస్తువులన్నిటినీ సిద్ధం చేసుకోవాలి. దైవానికి నమర్పణ చేస్తున్నామనే భావనతో పూజాద్రవ్యాలను ఏర్పాటుచేసుకోవాలి. అటువంటి ద్రవ్యాలతో చేసిన అర్చన మాత్రమే భగవంతుడికి ప్రీతిపాత్రమవుతుంది.

అమృత ఫలం.. ఐస్ ఆపిల్!



తాటి ముంజలు.. ఎండకాలంలో మాత్రమే లభించే అమృత ఫలాలు. చూసేందుకు తెల్లని మంచు ముద్దలా నోట్లో వేసుకుంటే కరిగిపోయే వీటిని 'ఐస్ యాపిల్' అని పిలుస్తారు. ఎన్నో పోషకాలు, విటమిన్లతో నిండిన ఈ పండ్లు ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందిస్తాయి. తాటి ముంజల్లో యాంటి ఇన్ఫ్లమేటరీ,యాంటిబ్యాక్టీరియల్, యాంటి క్యాన్సర్, యాంటి డయాబెటిక్ లక్షణాలుఅధికం. ఇవి..వివిధ వ్యాధులను దరిచేరనీయకుండా.. మన ఆరోగ్యానికి భరోసా కల్పిస్తాయి. తాటిముంజల్లో నీటి శాతం ఎక్కువ. కాబట్టి, వేసవిలో డీహైడ్రేషన్‌ను సమర్థంగా నివారిస్తాయి. వడదెబ్బకు గురైనవారికి తక్షణ ఉపశమనం అందిస్తాయి. శరీరానికి కావాల్సిన మినరల్స్, చక్కెర పదార్థాలను సమతుల్యం చేస్తాయి. శరీరాన్ని చల్లబరచడంతోపాటు రోగ నిరోధక శక్తిని పెంచడంలోనూ సహాయపడతాయి. ఇందులో అధికంగా లభించే ఫైబర్.. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇక తక్కువ కేలరీలతో కూడిన తాటిముంజలు బరువు తగ్గడంలోనూ సాయపడతాయి. ముంజల్లో లభించే యాంటి ఆక్సిడెంట్లు.. చర్మ ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. ఫైటోకెమికల్స్, ఆంథోసయనిన్ లాంటివి శరీరంలో వివిధ రకాల ట్యూమర్స్, బ్రెస్ట్ క్యాన్సర్ కణాలను అభివృద్ధి చేస్తాయి. వీటిని తాటి ముంజలు నిర్మూలిస్తాయని పలు పరిశోధనల్లో తేలింది. అందుకే, ఐస్ యాపిల్స్‌ను రెగ్యులర్‌గా తినేవారు.. వివిధ క్యాన్సర్ల బారిన పడకుండా ఉంటారని పరిశోధకులు చెబుతున్నారు. ఇక ఇందులోని పొటాషియం.. కాలేయ సంబంధ వ్యాధులను తగ్గిస్తుంది. ఇక చాలామంది గర్భిణులు మలబద్ధకం, అసిడిటీ సమస్యతో బాధపడుతుంటారు. అలాంటివాళ్లు తాటిముంజలను తీసుకుంటే.. వారి జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. అసిడిటీ, మలబద్ధకం తగ్గుముఖం పడతాయి. ఎండల్లో తిరగడం వల్ల ముఖంపై వచ్చే చిన్నచిన్న మొటిమల్లాంటి పొక్కులను తాటి ముంజలు సమర్థంగా అడ్డుకుంటాయి. అయితే, కొందరు ముంజలపై గోధుమ రంగులో ఉండే పొట్టును తీసేసి.. కేవలం తెల్లటి పదార్థాన్ని మాత్రమే తింటారు. కానీ, ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుంటాయని, అది ఆరోగ్యానికి మరింత మంచిదంటున్నారు నిపుణులు.

ఈ పొరబాట్లు చేయకండి..



చాలా మందికి టీ అనేది కేవలం ఒక పానీయం కాదు, ఒక అనుభూతి. రోజూ ఎంతో ఆసక్తిగా తాగే ఈ టీలో చేసే కొన్ని సాధారణ తప్పులు మన ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతాయి. టీని సరిగ్గా తాగకపోవడం శరీరానికి హానికరం. టీని తరచుగా తాగడం వల్ల, ఖాళీ కడుపుతో తాగడం వల్ల, లేదా ఎక్కువ టీ ఆకులను జోడించడం వల్ల టీ తాగే అలవాటు క్రమంగా శరీరానికి హాని కలిగిస్తుంది. టీ తాగేటప్పుడు ఈ తప్పులు అసలు చేయొద్దని నిపుణులు చెబుతున్నారు.

ఖాళీ కడుపుతో టీ తాగడం : కొంతమంది ఉదయం నిద్రలేచిన వెంటనే టీ తాగుతారు.. ఇది హానికరం. ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల అసిడిటీ సమస్యలు వస్తాయి. ఇది గ్యాస్, బర్నింగ్ సెన్సేషన్, మలబద్ధకం వంటి సమస్యలను కలిగిస్తుంది. కనుక టీ తాగే ముందు గోరువెచ్చని నీరు తాగాలి.

ఎక్కువ సార్లు : టీ ప్రియులు రోజుకు 4, 5 సార్లు లేదా అంతకంటే ఎక్కువ సార్లు టీ తాగుతారు. ఇలా చేయడం వల్ల శరీరంలో కెఫిన్ పరిమాణం పెరుగు తుంది. దీని వలన నిద్ర లేకపోవడం, భయం, అలసట కలుగుతుంది. అందువల్ల రోజుకు 2 కప్పుల కంటే ఎక్కువ తాగకూడదు. రాత్రి కూడా ఆలస్యంగా టీ తాగకూడదు.


ఘాటైన రుచి : ఘాటైన లేదా బాగా మరిగించిన టీని కొంతమంది ఇష్టపడతారు. ఇలా చేయడం వల్ల టానిన్, కెఫిన్ స్థాయిలు పెరుగుతాయి. ఇవి జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తాయి. కాబట్టి టీని ఎక్కువగా మరిగించి.. చాలా చిక్కగా చేయకూడదు.

భోజనం తిన్న వెంటనే : భోజనం చేసిన వెంటనే కొంతమందికి టీ తాగే అలవాటు ఉంటుంది. ఇది ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు. భోజనం చేసిన వెంటనే టీ తాగడం వల్ల ఆహారంలో ఉండే ఐరెన్, పోషకాల శోషణ తగ్గుతుంది. టీ తాగాలనుకుంటే భోజనం చేసిన తర్వాత 30-45 నిమిషాల తర్వాత మాత్రమే తాగాలి.

తీపి టీ : ఎక్కువ చక్కెర జోడించిన తీపి టీ కొంతమంది ఇష్టపడతారు. దీంతో టీలో అవసరమైన దానికంటే ఎక్కువ చక్కెరను కలుపుకుంటారు. అయితే అతిగా తీపి టీ తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి, ఊబకాయం, మధుమేహం సమస్యలు వస్తాయి. వీలైతే టీలో చక్కెరను తగ్గించాలి లేదా బెల్లంని ఉపయోగించాలి.

నోటి దుర్వాసనకు గ్లిజరిన్‌తో చెక్

కన్నీళ్లు కార్చడం కోసం నటులు గ్లిజరిన్ ఉపయోగిస్తారని తెలిసిందే. అదే గ్లిజరిన్ నవ్వులు కూడా తెప్పిస్తుందని తెలుసా? చాలామంది నవ్వలేక ఏడుస్తారు. నవ్వితే నోటి దుర్వాసనతో ఎదుటివాళ్లు ఏమనుకుంటారోనని నవ్వలేరు. నవ్వు ఆపుకోలేక నవ్వితే ఎదుటివాళ్లు నవ్వారని ఏడుస్తారు. ఇలాంటి సంకట స్థితిలో ఆ దుర్వాసనకు విరుగుడు గ్లిజరిన్. నోటి దుర్వాసనతో దీర్ఘకాలంగా బాధపడుతున్న వారికే కాదు వెల్లుల్లి, ఉల్లి తిన్నతర్వాత కూడా నోటి దుర్వాసన వస్తుంది. %ఈ రెండు రకాల దుర్వాసనలకు గ్లిజరిన్ చెక్ పెట్టేస్తుంది. గోరువెచ్చని నీటిలో గ్లిజరిన్ (గ్లిజరాల్) కలిపి కాసేపు పుక్కిలిస్తే దుర్వాసన మాయమైపోతుందట. ఉల్లి, వెల్లుల్లిలో గంధకం (సల్ఫర్) సమ్మేళనాలు ఉంటాయి. ఈ సమ్మేళనాలు అమైనో ఆమ్లాలు, ఇతర ఆమ్లాలుగా మారతాయి. నోటి దుర్వాసన రావడానికి కారణం ఇవే. గ్లిజరిన్‌తో నోటిని తడపడం వల్ల నోట్లో బ్యాక్టీరియా పెరుగుదల ఆగిపోతుంది. చిగుళ్ల ఆరోగ్యం మెరుగవుతుంది. చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసన



ఉంటే గ్లిజరిన్‌తో చేసిన మౌత్‌వాష్‌లు, టూత్‌పేస్టులు కూడా మార్కెట్లో ఉన్నాయి. అయితే, నోటి దుర్వాసన పోగొట్టే ప్రయత్నంలో గ్లిజరిన్ గొంతులోకి పోకుండా చూసుకోవాలి. లేదంటే వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, గొంతులో మంట వంటి సమస్యలు వస్తాయి.

ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా



ర్షాల్లో తేమ, నీటి కాలుష్యం వల్ల బ్యాక్టీరియా, కీటకాలు తయారవుతాయి. దీంతో అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. దగ్గు, జలుబు, ఫ్లూ వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్లు కూడా తలెత్తుతాయి. వీటి బారిన పడకుండా ఇంట్లోనే చిన్న చిట్కాలతో బయటపడవచ్చు. అవేంటో చూద్దాం.

తులసి : తులసిలో యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. ఇది ఇన్ఫెక్షన్ల నుండి కాపాడుతుంది. తులసి ఆకులను తినడం కానీ.. తులసి టీని తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అంతేకాకుండా శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. ఇంకా ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుంది.

అల్లం : అల్లంలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లేమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి జలుబు, దగ్గు, గొంతు నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తాయి. అల్లం టీ తీసుకోవడం లేదా ఆహారంలో అల్లం భాగం చేసుకోవడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది.

వెల్లుల్లి : వెల్లుల్లిలో యాంటీమైక్రోబయల్, రోగనిరోధక శక్తిని పెంచే అల్లిసిన్లో సమృద్ధిగా ఉంటుంది. పచ్చి వెల్లుల్లిని తీసుకోవడం వంటలో భాగం చేసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్‌లను నివారించవచ్చు. వెల్లుల్లితో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించవచ్చు. దీంతో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

వేప : వేపలో యాంటీమైక్రోబయల్, యాంటీవైరల్ లక్షణాలు ఉంటాయి. వేప ఆకులు లేదా వేప ఆధారిత ఉత్పత్తులను తీసుకోవడం వల్ల రక్తాన్ని శుద్ధి చేస్తుంది. అలాగే మలేరియా, డెంగ్యూ, ఫ్లూ వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా ఉండవచ్చు.

‘ఎల్‌నినో’ ముప్పు రానివ్వొద్దు.. తాగునీటికి ఇబ్బంది ఉండొద్దు : చైర్మన్ పుల్కం రాజు



శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ

వేములవాడ పట్టణంలోని శాత్రాజుపల్లి రెండో వార్డులో బుధవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ లోకేష్‌లు, కలిసి మౌలిక వసతుల కల్పన పనులను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. వార్డులో సీసీ రోడ్లు, మురుగునీటి కాల్వలు (డ్రైనేజీ) పురోగతితో పాటు పారిశుధ్య పనులను స్వయంగా పరిశీలించారు. కాలనీ వీధుల్లో సంచరిస్తూ త్రాగునీటి ఇబ్బందులు, డ్రైనేజీల నిర్వహణ, పారిశుధ్యం తీరుపై ప్రజలను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య పనుల్లో ఎలాంటి అలసత్వం వహించకూడదని, ప్రతిరోజూ చెత్త సేకరణ సక్రమంగా జరగాలని పారిశుధ్య సిబ్బందికి సూచించారు. పరిశీలన అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం వల్ల రాబోయే రోజుల్లో నీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉన్నందున, వార్డుల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరా వ్యవస్థలో ఎలాంటి ఆటంకాలు రాకుండా నిరంతరం పర్యవేక్షించాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శకంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, పట్టణాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగుతున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, స్థానిక కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ సుకుమార్ మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ రాకేష్,మున్సిపల్ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సంస్థ స్థలాన్ని కాపాడాలని కళాకారుల పాటతో నిరసన.. ఘనంగా సాగిన కళాకారుల రిలే దీక్ష..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లిహొహొపట్టణంలోని పాత శాస్త్రి చౌరస్తాలో ఉన్న ఖాదీ ముందు లలిత కళా సమితి మరియు మెటుపల్లి పాత తాలూకా ప్రాంత కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం రోజున మూడు రోజుల రిలే దీక్షలు ప్రారంభించారుహొహొకొందరు నాయకుల అండదండలతో దౌర్జన్యంగా అక్రమ ఆక్రమణకు గురైన లలిత కళా సమితి సంస్థ స్థలాన్ని కాపాడుకోవటానికి చేస్తున్న పోరాటంలో భాగంగా రిలే దీక్ష చేపట్టినట్లు కళాసమితి ప్రతినిధులు తెలిపారు..

మొదటిరోజు రిలే దీక్షకు బిఆర్ఎస్ టిఆర్ఎస్ సంఘీభావంహొహొసంస్థకు న్యాయబద్ధంగా అన్ని హక్కులు ఉన్నప్పటికినీ చర్యలు తీసుకోవటంలో అధికారులు అలసత్వం వహించడం విడ్డూరంగా ఉందని అన్నారుహొహొఅధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కరించకపోతే త్వరలో 500 మంది కళాకారులతో ధూం ధాం కార్యక్రమం నిర్వహిస్తామని కళాకారులు ప్రకటించారుహొహొఈ కార్యక్రమంలో లలిత కళా సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్‌హొహొజగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్ కోటగిరి వెంకటస్వామిహొహొటిఆర్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు లింగంపల్లి సంజీవ్ అధికార ప్రతినిధి మీనా సుఖేందర్ ప్రీతి కళాసమితి ప్రధాన కార్యదర్శి కోటగిరి చైతన్య జాయింట్ సెక్రటరీ డిఎల్ఎన్ వర్మ అనంతం, కళా శక్తి కళాకారులు ఎండి రహీమ్ సోమ భూమన్న, కధల్ నర్సయ్య, చెట్ల శోభన్, తోట గంగారం మట్టెల శ్రీనివాస్ రేగుంట హనుమాన్ నాట్య మండలి కళాకారులు కాలాలి రాజారెడ్డి సుంకే అశోక్ అంజయ్య రాజా అనంతం మల్లయ్య బి రాజారం సురేష్ మల్లేశం, ముత్యంపేట కళాకారులు విజయులు, చిరంజీవి రాజయ్య, మల్లేష్ నడిపి గంగారం చక్రధర్ పెద్దిరాజంసంజీవ ప్రసాద్ కళాకారులు కళాభిమానులు పాల్గొన్నారు.

కండక్టర్ ప్రవళికకు ఘనంగా నివాళులు అర్పించిన మంథని ఆర్టీసీ కార్మికులు..

టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

మణుగూరు డిపోకు చెందిన ఆర్టీసీ కండక్టర్ ప్రవళిక పై ప్రయాణికురాలు జరిపిన దాడిలో తీవ్రంగా గాయపడిన ఆమె, గత పది రోజులుగా హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఈ విషాద ఘటన పట్ల మంథని డిపో సిబ్బంది కార్మికులు దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేసింద్రు నిత్యం వేలాది మంది ప్రయాణికులతో మమేకమవుతూ, ఎండనకా వాననకా ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఆర్టీసీ కండక్టర్లపై దాడులు జరగడం అత్యంత ఆందోళనకరం. ప్రజాసేవలో నిమగ్నమైన ఉద్యోగుల ప్రాణాలకే రక్షణ లేకపోవడం బాధాకరం. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడులను తీవ్రంగా ఖండిస్తూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, కండక్టర్ ప్రవళిక మృతికి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విధి నిర్వహణలో ఉన్న ఆర్టీసీ ఉద్యోగులకు తగిన భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మంథని డిపోలలో మొదటి డ్యూటీ నుండి



నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియడం జరుగుతుంది... మరియు సంతాప సభ నిర్వహించి రెండు నిమిషాలు మౌనం పాటించి ప్రవళిక పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కార్మికులు ప్రార్థించారు.. ఈ కార్యక్రమంలో మంథని డిపో ఎండి రుద్ర జ్ఞానేశ్వర్. స్ టి ఐ వర్జిలాల్. కే కే రెడ్డి,ప్రధాన కార్యదర్శి తెలంగాణ మజ్దూర్ యూనియన్. గంధం రమేష్. ప్రధాన కార్యదర్శి. ఎంప్లాయిస్ యూనియన్. ఐలయ్య ఏ డి సి, సడవలయ్య ఎడిసి, కృష్ణ, శ్రీనివాస్, విజయ్, రాములు ఏ డి సి, అంజయ్య ఎడిసి,శ్రీనివాస్ పందిల్లా,ముఖీమ్ ఎల్ హెచ్. సురేందర్,రామయ్య ఎడిసి రాములు తదితర కార్మికులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక ప్రవచనాలను విమర్శించడం బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం..

టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్



మంథని నియోజకవర్గంలో బీఆర్ఎస్ నేతల తీరుపై మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న ఆగ్రహం.. యువతలో నైతిక విలువలు, ప్రజల్లో మానవతా దృక్పథం పెంపొందించేందుకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో దత్తపీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామీజీ ప్రవచన కార్యక్రమాలు నిర్వహిస్తే వాటిని కూడా రాజకీయ విమర్శలకు వాడుకోవడం బీఆర్ఎస్ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న మండిపడ్డారు.

బుధవారం మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా భక్తులు దైవస్వరూపంగా భావించే సచ్చిదానంద స్వామీజీపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ నేతలకు హితవు పలికారు. మంథని ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటే బీఆర్ఎస్ నాయకులకు వచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. ప్రతి అంశాన్ని రాజకీయం చేయడం తగదన్నారు.

బీఆర్ఎస్ పాలనలో మంథని, ముత్తారం మండలంలో ఇసుక రీచ్‌ల పేరుతో రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని, భారీ లారీల రాకపోకలతో రోడ్లు గుంతలమయమై ప్రజలు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. ఆ రహదారులకు మరమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత మంత్రి శ్రీధర్‌బాబుదేనని పేర్కొన్నారు. ఓడేడు వద్ద నిర్మాణ దశలోనే దెబ్బతిన్న వంతెన విషయంలోనూ గత పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చు చేసినా వంతెన కూలిపోయే పరిస్థితి రావడం వారి పాలనలోని అవినీతి, నాణ్యతా లోపాలకు నిదర్శనమని ఆరోపించారు. ఇసుక అక్రమ రవాణా, కమీషన్ల వ్యవహారాలను అడ్డుకుంటున్నారనే అక్కసుతోనే మంత్రి శ్రీధర్‌బాబుపై బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి, ఆధ్యాత్మికత, మానవతా విలువలను ప్రోత్సహించే కార్యక్రమాలను స్వాగతించాల్సింది పోయి విమర్శించడం సరికాదన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు నీచ రాజకీయాలు మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న హెచ్చరించారు.

సమస్యలు గాలికొదిలేసి గాలిమోటార్లలో తిరుగుతున్న సీఎం రేవంత్‌రెడ్డి : మాజీ ఎమ్మెల్యే మధూకర్

టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

ప్రజా సమస్యలను గాలికి వదిలేసి గాలిమోటార్లలో సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నాడని మంథనిమాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. గత 23రోజులుగా పెద్దపల్లిజిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం పద్ద నిరవధిక సమ్మె చేస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు ఆయన బుధవారం సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడేళ్ల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 90సార్లు ఢిల్లీకి వెళ్లాడని, ముఖ్యమంత్రి ఢిల్లీకి పదేపదే ఎందుకు వెళ్తున్నాడో ఎవరికి అర్థం కావడం లేదన్నారు.నిత్యం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందించే ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దురదృష్టకరమని అన్నారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల్లో దాదాపు 90 శాతం మంది మహిళలే ఉన్నారని, అయినప్పటికీ కనీసం ప్రసూతి సెలవులు కూడా కల్పించకపోవడం అనాగరికమని విమర్శించారు.

మహిళా ఉద్యోగులకు ఈహెచ్ఎస్, ఈఎస్ఐ వంటి వైద్య సదుపాయాలు, ఎక్స్‌గ్రేషియా, బీమా పథకాలు కూడా లేకపోవడం బాధాకరమన్నారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలనే న్యాయపరమైన సూత్రాన్ని ప్రభుత్వం అమలు చేయకపోవడం



విడ్డూరంగా ఉందన్నారు. ఢిల్లీ పర్యట నలు, హెలికాప్టర్ ప్రయాణాల కోసం ప్రజాధనం ఖర్చు చేసే బదులు గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమ స్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిగణనలోకి తీసుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని, ప్రసూతి సెలవులు, వైద్య బీమా, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్ తదితర సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, వారి సమస్యలు పరిష్కారమయ్యే వరకు సంపూర్ణ మద్దతు కొనసాగిస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు..

వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్

టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్



ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని, జబ్బు వచ్చాక ఆస్పత్రి చుట్టూ తిరిగేకంటే, రాకముందే నడకతో అడ్డుకోవడం తెలివైన పని అని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్ అన్నారు. సన్ రైస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లి జిల్లా మంథని ప్రభుత్వ కళాశాల గ్రౌండ్ లో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కు ప్రజల నుండి భారీ స్పందన లభించింది. ఈ క్యాంప్ ను వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యువతలో కూడా షుగర్, బీపీ, ఒబేసిటీ పెరుగుతోందని, దీనికి ప్రధాన కారణం నడక లేకపోవడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. సన్ రైస్ హాస్పిటల్ వైద్యులు క్యాంప్ లో షుగర్, బీపీ, గుండె, సాధారణ ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి, అవసరమైన వారికి సూచనలు సలహాలు ఇచ్చారు. డయాబెటిక్ స్క్రీనింగ్ లో డాక్టర్ రామని, క్యాంప్ మేనేజర్ కొత్తూరు రాజేందర్, కోఆర్డినేటర్ క్యాతం సతీష్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ తిరుపతి, వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వేల్పుల గట్టయ్య, ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్, కోశాధికారి తగరం రాజు, ముఖ్య సలహాదారులు కొమురోజు శ్రీనివాస్, కర్రు శ్రీనివాస్, రావికంటి మనోహర్, మంథని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సీనియర్ జర్నలిస్టులు కొమురోజు చంద్రమోహన్, చిట్టిమల్ల సంతోష్, దొరగొర్ల రవీందర్, లక్కాకుల నాగరాజు, మరియు లక్ష్మీనారాయణ దేవాలయం చైర్మన్ తిరుమలేష్, శివ ఏజెన్సీ దొంతుల రాజన్న, విశ్వబ్రాహ్మణ వీధి సమ్మయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపునకు 100 రోజుల ప్రచారం..

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ కోయ శ్రీహర్ష సూచనల మేరకు 100 రోజుల చదవడం, రాయడం ప్రచారం, జాతీయ విద్యా సామర్థ్యాల అంచనా కార్యక్రమం -- 2027పై మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి పాఠశాలల సముదాయ సమావేశం నిర్వహించారు. సముదాయ ప్రధానోపాధ్యాయుడు ఆర్. రమేష్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా వనరుల వ్యక్తి ఎన్. రవి ఉపాధ్యాయులకు ప్రచార లక్ష్యాలు, కార్యాచరణ ప్రణాళికపై వివరించారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 2026 అక్టోబర్ 30 నుంచి 2027 ఫిబ్రవరి 28 వరకు 100 రోజులపాటు ఈ ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. తరగతి గదుల్లో నిర్వహించిన విద్యార్థుల సామర్థ్య పరీక్షల ద్వారా వారి అభ్యసన స్థాయిలను గుర్తించి, ప్రాథమిక అభ్యసన లోపాలను సరిదిద్దడమే ఈ ప్రచారం ప్రధాన ఉద్దేశమని వివరించారు. విద్యార్థుల్లో చదవడం, చదివిన విషయాన్ని అర్థం చేసుకునే నైపుణ్యాలు మెరుగ్గా ఉన్నప్పటికీ, సొంతంగా రాయడం, గణితంలో భాగహారం చేయడంలో మరింత శిక్షణ అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో రాత నైపుణ్యాలను పెంపొందించేందుకు ఆరు దశల బోధనా విధానాన్ని అమలు చేయాలని సూచించారు.

ఇందులో భాగంగా పరిశీలించడం, ఐదు ప్రశ్నలు ఒక ప్రాథమిక ప్రశ్న ద్వారా సమాచారాన్ని రాబట్టడం, పదాల జాబితా తయారు చేయడం, నమూనా చూపించడం, విద్యార్థులతో రాయించడం, చివరగా వారి రచనలను ఇతరులతో పంచుకోవడం వంటి దశలను క్రమపద్ధతిలో పాటించాలని తెలిపారు. ఈ విధానం ద్వారా విద్యార్థులు



పదాల నుంచి వాక్యాలు రాయడం వరకు క్రమంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటారని వివరించారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, గణితంలో అవసరమైన సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా అభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల పురోగతిని అంచనా వేయాలని తెలిపారు. ఈ సమావేశంలో వనరుల వ్యక్తులు లక్ష్మణ్, చంద్రశేఖర్, రాము, పాఠశాల సముదాయ వనరుల సమన్వయకర్తలు మల్లయ్య, స్వప్న, సుప్రజ, రాధికతో పాటు సముదాయ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్పసేవ మరొకటి లేదు..

శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ



మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో పేదలకు అన్నార్తులకు మరియు భక్తులకు గత 2035 రోజులుగా నిరంతర అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దీనికి దాతలు అందించే ప్రతి రూపాయి ప్రతి ఒక్కరి సహకారం ఆకలితో ఉన్న వారి కడుపు నింపడానికి ఉపయోగపడుతోందని నేటి సమాజంలో ఎంతో మంది ఆకలితో అలమటిస్తున్న పరిస్థితుల్లో మనకు ఉన్న దానిలో కొంత భాగాన్ని అవసరంలో ఉన్న వారికి పంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మన పుట్టినరోజులు వివాహ వార్షికోత్సవాలు పండుగలు, పితృదేవతల స్మరణ వంటి శుభ సందర్భాలను పురస్కరించు కుని అన్నదాన కార్యక్రమం జరపడం ఎంతోపుణ్యమైనదని నేటిఅన్నదాతలుగా కొక్కొండ వీరయ్య జ్ఞాపకార్థం వీరి కుమారుడు కోడలు కోకొండ నరసింహచారి శోభ దంపతులు మరియు కుటుంబ సభ్యులు శాశ్వత అన్నదాత లుగా జువ్వాడి వెంకటేశ్వర రావు స్నేహలత ప్రతాప స్వప్న సంపత్ నగబోతు రవీందర్ జ్యోతి గణాచారి సాంబశివ్ శైలజ దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత మరియు వీరి కొడుకులు కోడళ్ళు ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ఉన్నారని ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి దాతకు ట్రస్ట్ సభ్యులకు సేవలు అందిస్తున్న సభ్యులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ సేవాభావం కలిగిన వారు ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుతూ మన మందరం చేయి చేయి కలుపుదాం ఆకలి లేని సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం అంతే కాకుండా ఆపదలో ఉన్నవారిని ఆదుకుందాం మానవత్వాన్ని చాటుదామని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ పొలాస రాజేందర్ సగ్గు రాహుల్ పసుల శ్రీధర్‌లు పాల్గొన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com